ప్రజల సంక్షేమం.. వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం

- పలు ప్రాంతాల్లో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం నిర్వహణ
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఆవశ్యకతను వివరించిన ప్రజాప్రతినిధులు
- ప్రజల నుంచి విశేష స్పందన



పెద్దతిప్పసముద్రం : సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు



వాల్మీకిపురం : సంక్షేమ పథకాల బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

తంబళ్లపల్లె: మదనపల్లె క్లస్టర్ పరిధిలోని మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే' కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావాల్సిన ఆవశ్యకతను ప్రజాప్రతినిధులు, నాయకులు వివరించారు. తంబళ్లపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కరీం మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం సీఎం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, అందుకనే మరోసారి సీఎంగా జగనే కావాలని అన్నారు. అనంతరం గ్రామంలో జరిగిన అభివృద్ధి, చేసిన ఖర్చు వివరాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలు, పేదల ఆర్థికాభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలు, పథకాల గురించి అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, సింగిల్‌విండో చైర్మన్ భార్గవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చౌడేశ్వర, సర్పంచుల సంఘం అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జమాల్‌బాషా, ప్రత్యేక ఆహ్వానితులు చిన్నరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మైనుద్దీన్, రామమూర్తి, సాదిక్, శివారెడ్డి, పెద్దశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలి

గుర్రంకొండ: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించే బాధ్యత వలంటీర్లపై ఉందని జెడ్పీటీసీ సద్రీన్‌ముక్తియార్ అన్నారు. మండలంలోని తరిగొండ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద జగనన్న ప్రభుత్వం గ్రామంలో పథకాల ద్వారా ఎంత మేరకు నిధులు ఇచ్చిందో డిజిటల్ బ్యానర్ ద్వారా ప్రదర్శించారు. సచివాలయం దగ్గర దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్కడే వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని తరిగొండ పంచాయతీకి నాలుగున్నరేళ్లుగా జగనన్న వివిధ పథకాల రూపంలో రూ.48 కోట్లు ప్రజలకు నేరుగా అందజేశారన్నారు. వలంటీర్లపై జగనన్న ఎంతో నమ్మకం పెట్టుకొన్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేసే బాధ్యత వారిపై ఉందన్నారు. జగనన్న చేసిన మేలును, అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి కుటుంబానికి తెలియజేయాల్సిన బాధ్యత వలంటీర్లపై ఉందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్బీకే చైర్మన్ జయచంద్రారెడ్డి, మండల ప్రత్యేక ఆహ్వానితులు అప్పల్ల, ఈవోపీఆర్డీ బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కల్యాణి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి జగనే కావాలి

పెద్దతిప్పసముద్రం : పేదలు ఆర్థికాభివృద్ధి చెందేందుకు జగనన్నే మళ్లీ సీఎం కావాల్సిన అవసరం ఉందని వైఎస్సార్‌సీపీ ప్రజా ప్రతినిధులు అన్నారు. మండల కేంద్రంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించి సదరు పంచాయతీలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు మహమూద్, గణపతిరెడ్డి, శివన్న, డ్రిప్ రమణ, శోభా, శంకర్, భాగ్యమ్మ, కార్యం చంద్ర, సందీప్, వెంకట్, వెంకటరెడ్డి, బసిరెడ్డి, పూల గిరీష్, భాస్కర్‌నాయుడు, ఖాదర్‌వలి, నందీప్‌రెడ్డి, ఉత్తన్న, శివారెడ్డి, మధు, రవిశంకర్, పాలశీనా, ఆనంద్‌రెడ్డి, సాధిక్, దండు శీనా, వెంకటరమణ, రవి, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తో సకల జనుల సంక్షేమం

కురబలకోట: సీఎం జగన్ పాలనలో అన్ని సామాజిక వర్గాలకు మేలు జరుగుతోందని ఎంపీపీ బి. దస్తగిరి, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ కోళ్ల వాసుదేవరెడ్డి అన్నారు. చింతమాకులపల్లెలో సర్పంచ్ కోళ్ల విమలమ్మ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం అట్టహాసంగా సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో కూడా అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీలను 99 శాతంకు పైగా నెరవేర్చడం జరిగిందన్నారు. చిన్నపిల్లల మొదలుకుని పెద్దల వరకు అన్ని వయస్సుల వారికి ఆయా పథకాల ద్వారా లబ్ధి చేకూర్చారన్నారు. పంచాయతీలు, డివిజన్ కేంద్రాలు, జిల్లాల పునర్విభజన చేశారన్నారు. పాలన ప్రజలకు మరింత దగ్గర చేశారన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర భవిష్యత్తు కోసం, జన సంక్షేమం కోసం మళ్లీ సీఎంగా జగన్‌ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత, అవసరం ఎంతైనా ఉందన్నారు.

సంక్షేమం అందాలంటే జగనే రావాలి

వాల్మీకిపురం: కులం, మతం, పార్టీ భేదాల్లేకుండా, పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాలంటే ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే రావాలని సర్పంచ్ గంగులమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు నీళ్లభాస్కర్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా వాల్మీకిపురం సచివాలయం 3లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి, వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు తన వారికే సంక్షేమం అందించారని, కానీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం తనకు ఓటు వేయని వారికి కూడా సంక్షేమ పథకాలను అందించాలని అధికారులను ఆదేశించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో షబ్బీర్ అహ్మద్, ఈవో ఉదయ్ కుమార్, పంచాయతీ సెక్రటరీ వెంకటేష్, నాయకులు కేశవ రెడ్డి, శ్రీధర్‌రాయల్, రాయుడు, ఆనంద, శ్రీనివాసులు శెట్టి, రాజేష్, చికెన్‌మస్తాన్, మదనమోహన్‌రెడ్డి, శ్రీనివాసులు, ముబారక్ తదితరులు పాల్గొన్నారు.

బంద్రేవులో..

పెద్దమండ్యం: మండలంలోని బంద్రేవులో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను, సచివాలయం పరిధిలోని కుటుంబాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధి పొందిన వివరాల డిజిటల్ బోర్డ్‌ను మండల పార్టీ కన్వీనర్ చాంద్‌బాషా ఆవిష్కరించారు. సచివాలయ పరిధిలోని కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పొందిన లబ్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆయేషా, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, వలంటీర్‌లు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో నవరత్నాల వెలుగులు

ములకలచెరువు: జగనన్న అమలు చేస్తున్న నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో వెలుగులు విరజిమ్ముతున్నాయని ఎంపీపీ సాయిలీల అన్నారు. మండలంలోని మద్దినాయునిపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీవో అశ్వినీ, సర్పంచ్ కృష్ణప్ప, ఎంపీటీసీ సుధాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే..

కలకడ : ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే తిరిగి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలని ఎంపీపీ శ్రీదేవి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు రవికుమార్‌రెడ్డి, కన్వీనర్ కమలాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుడిబండ పంచాయతీలో ఏపీకి ముఖ్యమంత్రిగా జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని కన్వీనర్ కమలాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జెండా ఆవిష్కరణ చేసి, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి పొందిన లబ్ధిని వివరించారు. వలంటీర్, వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజా ప్రతినిధుల పర్యటనలో ఎలాంటి సమస్యలు ఉన్నా రాత్రి నిద్ర చేసి గ్రామ అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షులు వెంకట్రమణరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజ్, వైఎస్సార్‌సీపీ నాయకులు అమరనాథరెడ్డి, సుధాకర, కుమార్‌రెడ్డి, రమణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి

రామసముద్రం: రామసముద్రంలో ఎంపీపీ కుసుమ కుమారి, మాజీ కన్వీనర్ సీనియర్ భాస్కర్‌గౌడ్ అధ్యక్షతన రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పథకాలు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదేనన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ రమణారెడ్డి, ఎంపీటీసీ మస్తాన్, కన్వీనర్ నందరెడ్డి, బీసీ నాయకులు గెవన్న, ఉపసర్పంచ్ మస్తాన్, కోలా హరినాథ్, బండ్లప్రభాకర్, షంషీర్, విజయారెడ్డి, సుధాకర్‌రెడ్డి, మంజునాథ్, మెకానిక్ వెంకటేష్, కృష్ణప్ప, భాస్కర్, నారాయణస్వామి, షమీవుల్లా, సచివాలయ సిబ్బంది , నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



కలకడ : వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



కురబలకోట : సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



తంబళ్లపల్లె: అభివృద్ధి పనుల బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు



గుర్రంకొండ: మాట్లాడుతున్న జెడ్పీటీసీ సద్రీన్ ముక్తియార్



రామసముద్రం: సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

క్లుప్తంగా

ఘనంగా శివపార్వతుల కల్యాణం



శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

పెద్దతిప్పసముద్రం : కార్తీక మాసోత్సవం, గరుడ నక్షత్రం సందర్భంగా గురువారం స్థానిక పార్వతీ సమేత విరూపాక్షేశ్వరస్వామి ఆలయంలో శివ పార్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. శివాలయం సేవకులు సనగరం పట్టాభిరామయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పుష్పాలతో శివ పార్వతుల ప్రతిమలను సుందరంగా అలంకరించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో కల్యాణోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన వేద పండితులు ఫణితేజ స్వామి, మురళీస్వామి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం

మదనపల్లె సిటీ : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని ఆర్టీసీ-1 డిపో మేనేజర్ మూరే వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక డిపో కార్యాలయంలో మదనపల్లె-తంబళ్లపల్లె రూట్‌లో లక్కీడిప్ విజేతలకు బహుమతులు అందజేశారు. డీఎం మాట్లాడుతూ ప్రయాణికుల కోసం ఆర్టీసీ పలు రూట్లలో బస్సులు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. ఆటోలు, జీపుల్లో ప్రయాణించకుండా ఆర్టీసీలో ప్రయాణించాలన్నారు. లక్కీడ్రాలో మాధవి మొదటి బహుమతి, లక్ష్మీదేవి ద్వితీయ బహుమతి, పద్మావతి తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ప్రయాణికులు తీసుకున్న టిక్కెట్ల వెనుక పేరు, ఊరి పేరు, మొబైల్ నంబర్ రాసి గిఫ్ట్‌బాక్సులో వేయాలన్నారు. కార్యక్రమంలో సీఐ రేవతి, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ రైతు విభాగం అధ్యక్షుడిగా భాస్కర్‌రెడ్డి



పీలేరు రూరల్ : వైఎస్సార్‌సీపీ రైతు విభాగం పీలేరు మండల అధ్యక్షుడిగా కాకులారం భాస్కర్‌రెడ్డిని నియమించినట్లు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన ఆయనకు ఈ పదవి ఇచ్చినట్లు చెప్పారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవీ ఇచ్చిన ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జి.వి.శ్రీనాథరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.


గురజాడ అప్పారావుకు ఘన నివాళి



గురజాడ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వాల్మీకిపురం : రచయిత, సంఘ సంస్కర్త, కవి గురజాడ అప్పారావు వర్ధంతిని జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పివిసి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ప్రభుచరణ్ మాట్లాడుతూ 1862 సెప్టెంబర్ 21న విశాఖ జిల్లా రామవరంలో గురజాడ జన్మించారని, విజయనగరం మహారాజావారి కళాశాలలో బీఏ ఉత్తీర్ణులయ్యారన్నారు. గురజాడ రాసిన కన్యాశుల్కం నాటకానికి సాహితీలోకంలో ఒక ప్రత్యేక స్థానముందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సావిత్రి, ఉపాధ్యాయులు రమణప్ప, నాగరాజ, పురుషోత్తం, దుర్వాసులు నాయుడు, కదీర్‌బాషా, తారాదేవి, రెడ్డెమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలేజీని సందర్శించిన నాక్ బృందం



ప్రిన్సిపల్, అధ్యాపకులతో నాక్ బృందం సభ్యులు

మదనపల్లె సిటీ : స్థానిక చిత్తూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజీని నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ సభ్యులు గురువారం సందర్శించారు. కాలేజీలోని అన్ని విభాగాలను వారు పరిశీలించారు. ప్లేస్మెంట్ సెల్, యోగా సెంటర్, కెరీర్ కౌన్సిల్ సెంటర్, యాంటీ ర్యాగింగ్ సెల్, లైబ్రరీ, స్పోర్ట్స్, జిమ్ సెంటర్, మెస్, హాస్టల్స్, కాలేజీ తరగతి గదులు, ల్యాబరేటరీలను సందర్శించారు. విద్యార్థులు, అధ్యాపకులతో సంభాషించారు. బోధనా పద్ధతులు బాగున్నాయని తెలిపారు. సభ్యులు ప్రొఫెసర్ నరేంద్ర బహుదూర్‌సింగ్, వైస్ చాన్స్‌లర్ ఖాజా మొహిద్దీన్, జగదీష్‌సింగ్‌లెటర్, డాక్టర్ దత్తాత్రేయ కాలేజీ డైరెక్టర్ రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ సతీష్‌బాబు, చైర్మన్ రామమోహన్‌రెడ్డి, ప్రెసిడెంట్ నాగమల్లారెడ్డిలను కలిసి కాలేజీలో నాణ్యమైన విద్య అందిస్తున్నారని తెలియజేశారు.

ఓటర్లుగా నమోదు చేసుకోవాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

మదనపల్లె సిటీ : విద్యార్థులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణవేణి అన్నారు. గురువారం స్థానిక కాలేజీలో ఓటర్ల నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధ్యాపకులు విష్ణుప్రియ, వనజ, జ్యోతి, మోహన్‌బాబు, ఖాజావల్లి, మోహన్‌వల్లి తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలు

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని ఆర్‌ఆర్‌ఎస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. హెచ్‌ఐవీ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.

2, 3న ప్రత్యేక ఓటరు నమోదు

గుర్రంకొండ : డిసెంబర్ నెల 2, 3 తేదీలలో మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఖాజాబీ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కొత్త ఓటు నమోదు చేసుకొనే వారు, చనిపోయిన వారి పేరు ఓటరు జాబితాలో తొలగించేందుకు, మార్పులు, చేర్పులు వంటివి కేంద్రాల్లో చేపడతామన్నారు.

ఎలక్ట్రిక్ వాహనాలకు కొత్త చార్జర్ తయారీ



పూజారి అంజప్ప

కురబలకోట: మండలంలోని అంగళ్లు దగ్గరున్న విశ్వం ఇంజినీరింగ్ కళాశాల ట్రిపుల్ ఈ హెచ్‌ఓడీ పూజారి అంజప్ప ఎలక్ట్రికల్ వెహికల్ చార్జర్‌పై పేటెంట్ పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణారెడ్డి గురువారం తెలిపారు. ఇతను అనంతపురం జేఎన్‌టీయూ ప్రొఫెసర్ డాక్టర్ జితేంద్రగౌడ్ ఆధ్వర్యంలో పరిశోధన చేశారన్నారు. నూతన టెక్నాలజీ, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కొత్త చార్జర్‌ను ఆవిష్కరించారన్నారు. మల్టీ ఆబ్జెక్టివ్ ఆప్టి వెహికల్ బ్యాటరీ చార్జింగ్ షెడ్యులింగ్, రియల్ టైం గ్రిడ్ లోడ్ మానిటరింగ్, రెన్యువబుల్ ఎనర్జీ సోర్స్ ఇంటిగ్రేషన్, బ్యాటరీ హెల్త్ మాట్రిక్స్, కస్టమర్ బిహేవియర్ అనాలసిస్ అండ్ ప్రిడెక్టివ్ అనలటిక్స్ అంశాలను పొందుపరిచారన్నారు. ఈ కొత్త ఆవిష్కరణలో స్టేబుల్‌గా ఎలక్ట్రికల్ గ్రిడ్‌ను డైనమికల్‌గా బ్యాలెన్స్ చేస్తుందన్నారు. ఎనర్జీ ఖర్చు, బ్యాటరీ లైఫ్ స్పాన్, యూసర్ కన్వీనియన్స్‌కు అనుగుణంగా ఆటోమేటిక్‌గా ఆపరేట్ చేయగలదన్నారు. త్వరితగతిన చార్జింగ్, విద్యుత్ ఆదా ఆపై విద్యుత్ చార్జీలను గణనీయంగా తగ్గిస్తుందన్నారు. రాబోయే రెండేళ్లలో ఇలాంటివి మార్కెట్లోకి రాగలవన్నారు. విశ్వం విద్యా సంస్థల నిర్వాహకులు ఎం.ప్రభాకర్‌రెడ్డి, కళాశాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు.. అంజప్పను అభినందించారు. ఇతను మండలంలోని తెట్టు పాలేటి గంగమ్మ ఆలయ కమిటీ చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

'ఆడుదాం ఆంధ్ర'లో భాగస్వాములు కావాలి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మనూజారెడ్డి

మదనపల్లె : జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మన వాళ్లు పోటీపడేలా తీర్చిదిద్దడం, యువకుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర నిర్వహిస్తోందని, యువత, ప్రజలు కార్యక్రమంలో భాగస్వామ్యులయ్యేలా చూడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు చైర్‌పర్సన్ అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిల్‌ను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర పేరుతో దేశంలోనే అతి పెద్ద క్రీడాసంబరానికి రాష్ట్రప్రభుత్వం సన్నాహాలు చేస్తోందన్నారు.

పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరపాలి

వర్షాకాలంలో డ్రైయిన్లు పొంగిపొర్లకుండా, మురుగు రోడ్లపైకి ప్రవహించకుండా పారిశుధ్య సిబ్బంది నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. వార్డు కౌన్సిలర్లు సచివాలయ శానిటేషన్ సెక్రటరీలతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం ఎజెండాలోని అంశాలన్నింటికీ సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం జరిగిన చర్చలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జింకాచలపతి మాట్లాడుతూ గత కౌన్సిల్‌లో మెజారిటీ కౌన్సిలర్లు ఆమోదించిన ఆజెండాలోని అంశాలను, ప్రస్తుత అజెండాలో పొందుపరచడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 25 మంది కౌన్సిలర్లు ఆమోదం తెలిపినప్పటికీ, మినిట్స్‌బుక్‌లో నమోదు చేయకుండా, ఐదుగురు కౌన్సిలర్లు డిసెంట్ తెలిపారని, మళ్లీ అజెండాలో చేర్చడం మున్సిపల్ చట్టం నిబంధనలకు వ్యతిరేకమన్నారు. 6వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వార్డుల్లో అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసే నిధులను ఆయా వార్డుల్లోనే ఖర్చుచేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల, డీఈ శ్రావణి, కౌన్సిలర్లు, కోఆప్షన్ మెంబర్లు పాల్గొన్నారు.

విశేష స్పందన

మదనపల్లె : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి మదనపల్లె అర్బన్, రూరల్ పరిధిలో యువకులు, క్రీడాకారుల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఎంపీడీఓ భానుప్రసాద్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నవంబర్ 27 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల వారీగా ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించామన్నారు. డిసెంబర్ 5 నుంచి గ్రామ స్థాయిలో పోటీలు ప్రారంభమైతే, మండల స్థాయిలో 15 నుంచి 2024 జనవరి 24వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఆడుదాం ఆంధ్రలో క్రీడా పోటీలకు యువకులు 1902 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు. అలాగే పోటీలను వీక్షించేందుకు ప్రజలు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ రెడ్డెమ్మ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం



రోడ్డు పనుల ప్రారంభానికి భూమిపూజ చేస్తున్న నాయకులు

కేవీపల్లె : మండలంలోని మారేళ్ల నుంచి మంచాలమందకు 5.5 కిలోమీటర్ల మేర రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా గురువారం మారేళ్లలో భూమిపూజ చేసి, పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి సహకారంతో 5.5 కిలోమీటర్ల రోడ్డు అభివృద్ధికి జెడ్పీ నిధులు రూ. 25 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. ఈ రోడ్డు పూర్తి అయితే పలు గ్రామాలకు మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యుడు పరుశురాం, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, వాసయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రమణయ్య

కలకడ : ఎయిడ్స్, టీబీ వ్యాధిపై విద్యార్థులు కనీస అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమణయ్య అన్నారు. గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని కలకడ కృషి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి పనులు చేయకూడదు, ఎలాంటి పనులు చేయాలి అనే విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలకడ కృషి సంస్థ మేనేజర్ శ్రీనివాసులు, ఏఎన్‌ఎం చంద్రనాగమ్మ సిబ్బంది ధనలక్ష్మి, జాబీద్ తదితరులు పాల్గొన్నారు.

అమరనారాయణపురంలో సంకల్ప యాత్ర



అమరనారాయణపురంలో యాత్ర ప్రచారం

బి.కొత్తకోట : మండలంలోని కోటావూరు పంచాయతీ అమరనారాయణపురంలో గురువారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలపై ప్రచారం నిర్వహించే ఈ యాత్ర రథం మండలంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా కేంద్ర పథకాలపై ఎల్‌ఈడీ తెరపై చిత్ర ప్రదర్శన నిర్వహించారు. పథకాల ద్వారా ప్రజలకు కల్పిస్తున్న సౌకర్యాలను, 2047 నాటికి దేశాన్ని అగ్రగామిగా నిలపాలన్న ప్రధాని మోదీ లక్ష్యాన్ని అధికారులు వివరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీపీ లక్ష్మీనరసమ్మ, జెడ్పీటీసీ రామచంద్ర, సర్పంచులు బీమగాని నాగిరెడ్డి, ప్రమీల, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, సచివాలయ ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు.

పేదల అభివృద్ధే జగనన్న ధ్యేయం



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

పీలేరు : పేదల అభివృద్ధే జగనన్న ధ్యేయమని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని తలపుల పంచాయతీ అబ్బువరంవారిపల్లె, చెరుకువారిపల్లె, దళితవాడ, చిల్లావాండ్లపల్లె, రాజువారిపల్లె, రెడ్డివారిపల్లెలో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన పథకాలు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న పథకాలు కొనసాగాలంటే మరోసారి వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వంద శాతం అమలు చేశారని తెలిపారు. రాష్ట్రంలో అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు లేనిపోని విమర్శలు చేస్తున్నారని చెప్పారు. వారి విమర్శలను తిప్పికొట్టాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రొంపిచెర్ల గానుగచింత నుంచి తలపుల వరకు సప్లయ్ చానల్ పనులు చేట్టాలని కోరారు. ఈ పనులు పూర్తయితే ఏడు చెరువులకు నీరు అందుతుందని తెలిపారు. వీటి ద్వారా 700 ఎకరాలకు సాగు నీరు అందుతుందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రతిపాదనలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్, ఉపాధి అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శిరీషా సందీప్‌రెడ్డి, నాయకులు మల్లికార్జునరెడ్డి, చక్రపాణిరెడ్డి, మస్తాన్, కేశవరెడ్డి, అమరనాథరెడ్డి, చంద్రకుమార్‌రెడ్డి, గోపి, సుధీర్‌రెడ్డి, వెంకటరమణనాయుడు, అమరనాథనాయుడు ఆంజినేయులునాయుడు, శేఖర్, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

ములకలచెరువు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరుగునని ఎంపీడీవో అశ్వినీ గురువారం పేర్కొన్నారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆమె కోరారు. అన్ని శాఖల మండల స్థాయి అధికారులు సమగ్రమైన ప్రగతి నివేదికలతో రావాలని సూచించారు.

సౌకర్యాలు కల్పించండి

పెద్దతిప్పసముద్రం : దళిత కాలనీల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను పలువురు కోరారు. గురువారం మండలంలోని రంగసముద్రం దళితవాడలో ఎంపీడీవో గిరిధర్‌రెడ్డి, ఆర్‌ఐ అనీషాల ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కాలనీ వాసుల సౌకర్యార్థం మురికి కాలువలు, సిమెంటు రోడ్లు వేయించాలని, శ్మశానానికి దారి సౌకర్యం కల్పించాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ నారాయణ, జేఈలు హరి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సామాజిక తనిఖీ బహిరంగ సభ

గుర్రంకొండ : గుర్రంకొండలోని ఉపాధి హామీ కార్యాలయం వద్ద శుక్రవారం సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశులు తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉపాధి హామీ కార్యాలయంలో సామాజిక తనిఖీ బహిరంగ సభ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. గత పదిహేను రోజులుగా మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో 2022-23 ఏడాదికి సంబంధించి జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు తనిఖీలు చేశారన్నారు. ఈ వివరాలను సామాజిక తనిఖీ బహిరంగ సభలో చదివి వినిపిస్తారన్నారు. కావున ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఉద్యోగాలకు ఎంపిక

పీలేరు : స్థానిక ఎంజేఆర్ కాలేజీలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 12 మంది ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ అవినాష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం టాప్ అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో కంపెనీ ప్రతినిధులు నవీన్, జీవన్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు చేశారు. 149 మంది అభ్యర్థులు హాజరు కాగా 12 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్‌రెడ్డి, ప్లేస్‌మెంట్ స్టాఫ్ రవి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలం

పీలేరు రూరల్ : పీలేరు సెబ్‌స్టేషన్ పరిధిలో పట్టుబడ్డ మూడు ద్విచక్రవాహనాలకు వేలం వేయగా రూ. 13,452 ఆదాయం వచ్చినట్లు సీఐ గురుప్రసాద్ తెలిపారు. గురువారం సెబ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ వి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాహనాలకు వేలం వేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రభుత్వం ధర రూ. 9200 కాగా, జీఎస్టీతో కలిపి రూ.13,452 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. అలాగే 77 లీటర్ల సారా నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెబ్ ఎస్‌ఐ లక్ష్మీనరసయ్య, సిబ్బంది పాల్గొన్నారు.